(1) విప్రనారాయణచరితము.

...ఇది తొండరడిప్పొడి యాళ్వారు చరిత్రము. కవిత్రయములోని ... చెదలువాడ మల్లయకవిచే రచియింపఁబడిన యపూర్వగ్రంథము. ...లలో గణింపఁదగినది. వైజయంతీవిలాసముకంటె మిన్న. ౫ ఆశ్వా... ...ర్ణమైన ౧౮ పుటలపీఠిక. వెల రు. ౦-౮-౦.

(2) ... (ఆంధ్రవచనము.)

...ముల క్రిందట మధురాపురాధీశ్వరుం డగు విజయరంగ చొక్కనాథుని ...డును నయిన సముఖము వేంకటకృష్ణప్ప నాయఁకునిచే రచింపఁబ... ...లి మనోహరము. ధార యనర్గళము. అందలి ముఖ్యముగాఁ ఆంధ్రమునను, ఇంగ్లీషునను టీకలు గలవు. వెల రు. ౦-౧౨-౦. ...సం॥ ఇంటరుమీడియేటుపరీక్షకుఁ బఠనీయగ్రంథము.

STUDENTS LIBRARY 1432

(3) కవిజనాశ్రయము.

వేములవాడ భీమకవి విరచిత మగు ఛందశ్శాస్త్రము. ఆంధ్రచ్ఛందోగ్రంథములలో మిక్కిలి పురాతనము. అనేకలిఖితపుస్తక పరిశోధనపూర్వకముగా మూలపాఠము నిర్ణయింపఁబడినది. పాఠభేదములు పుటలయడుగునఁ జూపఁబడినవి. సంస్కృతకర్ణాటాంధ్రచ్ఛందస్సుల భేదాభేదము లచ్చటచ్చటఁ బ్రదర్శింపఁబడినవి. కవినిర్ణయము కాలనిర్ణయము, ఛందస్స్వరూపము మొదలగువిషయము లనేకములుగల విపులమగుపీఠికయు, విషయసూచికయు ననుక్రమణికయుఁ గలవు. విద్యార్థులకును బండితులకును గూడ నుపయోగకరము. వెల రు. ౦-౧౦-౦.

(4) యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము.

మ-రా-రా-శ్రీ జయంతి రామయ్యపంతులు బి.ఎ., బి.ఎల్. గారిచే రచింపఁబడిన సవిమర్శ పీఠికాపూర్వకముగాఁ బ్రకటింపఁబడినది. ఈశాసన మాంధ్రపద్యాత్మకము. నన్నయభట్టారకుని కాలముకంటె ముందుఁ బుట్టినది. ఆంధ్రభాషాస్వరూపము తెలియఁగోరువారల కత్యంతోపయోగకరము. 1917-1918 సంవత్సరములు బి.ఏ. పరీక్షకుఁ బఠనీయగ్రంథముగా నిర్ణయింపఁబడినది. వెల రు. ౦-౮-౦.

(5) నీతిసీసపద్యశతకము.

తాళ్లపాక పెదతిరుమలయ్య విరచితము. శ్రీవేంకటేశ్వరుల కంకితము. వెల రు. ౦-౨-౦.

(6) జ్యోతిశ్శాస్త్రసారము.

వచనము. శ్రీమాన్ కపిస్థళము కృష్ణమాచార్యులు బి.ఏ. ఎల్.టీ. గారిచే రచింపఁబడినది. ఖగోళవిషయములఁ దెలిసికొనఁ గోరువారి కిది యత్యంతోపకారకము. వెల రు. ౦-౮-౦.

(7) A Defeuce of Literary Telugu, by J. Ramayya Pantulu Guru..0-8-0.

కావలసినవారు, ఆంధ్రసాహిత్యపరిషత్కార్యదర్శులకు, చెన్నపురి, వ్రా...

ఆంధ్రసాహిత్యపరిషత్తు, చెన్నపురి.

విజ్ఞాపనము.

ఆర్యులార !

మాపత్రికకుఁ జందాల నీయవలసిన పాఠకోత్తము లీరెండవసంచిక యందినవెంటనే యీసంవత్సరము చందా 3 రు. లను మణిఆర్డరుమూలముగా దయచేయుదు రని కోరుచున్నాము. వెనుకటిచందాలు చెల్లింపవలసినవారికి వారువా రీయవలసిన మొత్తముధనమును దెల్పుచు నుత్తరములువ్రాయుచున్నాము. మాయుత్తరమునకుఁ బ్రత్యుత్తరముగా ధనముఁ బంప వేఁడుచున్నారము.

కార్యదర్శులు.

శ్రీనివాస వరదాచారి ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి చెన్నపురి 2/7 హారిను రోడ్డు, పుదుపేఁట, ఆంధ్రసాహిత్యపరిషత్కార్యస్థాపకులచేఁ బ్రచురింపఁబడియెను.

“తత్తేజఉద్దిశ్య ఇంద్రఏనం ప్రజాపతి మబ్రవీత్ । హేప్రజాపతే ఏతత్తేజో మహ్యంప్రయచ్ఛ ! అథాహంతేజస్వీసన్నేతేషాం దేవానామ ధిపతిర్భవిష్యామీతి । తతఃప్రజాపతి రిదమబ్రవీత్, ఏతత్తేజస్తుభ్యం ప్రదాయ కోహంస్యాం? అక్షమంమాం కోవాగణయే దిత్యభిప్రాయః । అథేంద్రఃప్రజాపతిం ప్రత్యబ్రవీత్ । కోహమిత్యత్ర “క” ఇత్యనేనశబ్దేన యదేతద్బ్రవీషీత్యేత దేవత్వం । అత్రయదేతదింద్రేణోక్తం తదేతద్యుక్తం । క ఇత్యేతస్య ప్రజాపతినామత్వాత్ । అత్రకింశబ్దః కశబ్దశ్చేతి మకారాంతాకారాన్తౌ ద్వౌశబ్దౌ తయోరుభయోరపి పుంలింగైక వచనం । క ఇత్యేవం రూపంవాబ్రూతే మకారాంతస్తు ప్రజాపతివాచకః । తత్ర మకారాంత మభిప్రేత్య ప్రజాపతిః ప్రాయుక్త । కోబలాదేవ ప్రాణినామపి గౌరవం । తస్మింశ్చతుభ్యం దత్తేసతి ప్రజాపతిత్వ గౌరవస్య గతత్వాత్కోనామాహంస్యా మితి ప్రజాపతిప్రశ్నః । నకోహంస్యామితి ప్రజాపతిత్వమేవ వినశ్యతీత్యాక్షేపః । ఇంద్రస్తు శబ్దచ్ఛలాదకారాన్తత్వ మాశ్రిత్య ప్రజాపతిరహంస్యామితి । యదేతద్బ్రూషే తదేతత్స్యాః ప్రజాపతి రేవ భవేత్యర్థః । నహితేజో నిమిత్తం తవప్రజాపతిత్వం ప్రజాజనకత్వం తేజసో అనుపాదానత్వాత్ । యతో అతేజసోపి ప్రజాస్సృష్టత్వాత్ కింతుస్వాభావికం । అతస్తేజసిదత్తే తవస్వభావోనాపగచ్ఛతీత్యబ్రవీత్ ॥”

ఇందు శబ్దచ్ఛలాత్ అనుటచేత శ్లేష యుద్దేశింపఁబడినట్లు స్పష్టమగుచున్నది. నేను జెప్పిన యర్థమే యీవేదవాక్యమునకుఁ గలదని తెలియవచ్చుచున్నది.

కాశీభట్ట - బ్రహ్మయ్య.

ప్రాఁ దెనుఁగుఁ గవ్య

సిరిఁదాల్చు తేఁడొగిఁ జిన్నిచూడ్కులఁజూచు తెనుఁగుఁ జదువులరచ్చ లీర్పరు ఈశ!

గ్రిందనుగైవ్రాలు సేసిననేనయా! యణఁకువ మెఱయుచు, నాయోపు కొలఁదిఁ, దెనుఁగుఁ జదువులగుఱిచి, జానుమివులంగఁ, దొలితెనుఁగు నుడులన, తేట తెల్లగను, విన్నపమొక్కండు వినుపింతు మిమ్ము. మోడ్చియు నిరుచేయి, మ్రోఁకరిలఁబడియు, నెఱఁగియుఁ గైవారమొనరంగఁజేసి, తద్దయువేఁడుదు. నాలింపుడయ్య. మీరపోలెను నేనుఁ బ్రాఁబొత్తములు సాలఁజదువులేన; యొకింత సదివితినేని, వి— పోలెను నేనుఁ బ్రాఁబల్కులను వ్రాయనేరనయితిన సామకోర్చి మెన్నుడును. మీఁ బోలెన నాకు వ్రాయంగఁగాదేని, మీఱట్టులకు మాఱువల్కంగఁగాద, యని మీఁడ గడిఁదిగాఁ గట్టడిసేసితిరకొ; యది నే వినియిదియల్లినాడఁ; గాకేను మీతోడ నెనసి తూఁగుదునె? మీరేడ? నేనేడ? జగజెట్టులరకొ! నాయెఱిఁగినవి కొన్ని ప్రాఁబల్కులేర్చి, యింబుగానిందిడితిఁ బాడిదప్పకయ. యట్లయ్యు, నేదేని, దప్పు మొగపడిన మన్నింపుఁడని మిమ్ముదుర పిల్లివేడ; వేఁడంగ నేటికి? నేలంటిరేని, నాప్రేళ్లు నులివెట్టి, నానాల్కనరికట్టి, మ్రోఁచేత వ్రాయు, ముక్కునఁ బల్కుమన్నఁ, దిన్నంగ నాచొప్పు సేయ నోపుదునె? నిచ్చలు మిముఁబోలె మాటలాడెదను; మాటలాడిన పగిదివ్రాలు వ్రాయంగనేర్తు నించుక నేనుఁ బెక్కండ్రమాడ్కి. నట్లు వ్రాయఁగఁ బంపవ్రాయనునాను. బాపురె! మీవలెమరగాళు లెక్కించిందులు ద్రొక్కంగనతఁగులకొనె? పడుచు లేచుచుఁ బాఁపమెలికలఁ దారినడుచుచు నవి సుఁడీ లెస్సయనిచూపి, యొజ్జలు మిమ్మొద్దిగఱపిరి దానిన మరగిమెత్తురు మీరలొల్ల రొండెద్ది. యాటపాటల నారితేఱినవారు దొమ్మర్లు నవధానులెందఱేఁ గలరు. బుఱ్ఱతోనేలపై వారు వ్రాయుదురు; వీరు వింత వింతగ జదివి, బెకబెకమంచు నార్తురు, మాటలు దలక్రిందుసేసి; బళెబళెయని యెల్లరార్తురును మెచ్చి. యేరికిఁ దెలియదయా చదువుతీరు. దారయెఱుంగర తమమాట తెన్ను. విద్దయట్టిది యొకటి గొండొకనేర్చి, కొలువులోఁగొనియాడ నియ్యసేయుదురె? ప్రుల

* ఇక్కమ్మనుడులను నాయిచ్చమై నేనుగూర్చితి, నానాల్కకనువగునట్టు; చదువరి వీనులకింపెడునట్టు. పద్దెంబు లివియని పేర్కొన్వ నేను; బద్దెంబు లనిపల్కి ప్రాఁబడిఁ బరికించి కీడని దూరఁగఁ దగ దేరికేని. గద్దెకూర్పునకు నైకట్టడిలేద. గద్దెయకాదీని గడియింపనురదె? చుక్కలు గుఱుతులు నానేర్చి నట్లు చదువంగ నొనఁగూరుపాంటెనునిచితిని; దప్పేనిఁ బెద్దలవి యొఱకయ చదువుండ.

వడమినిఁ జేసి తడఁబడుదు రొక్కొ, తడబడ నల్వురును నగరె యని వెఱచి మిన్నకుం డుగ గాక, తెగుదురె యేరు? విద్దె యనునది నేర్పఁగ నలవడవలయు; నేర్పు సక్కఁగ మెఱయ నోపఁగ వలయుఁ. గాని నాఁ పలి వుచ్చి పఱప? దువ్వల నేవుల లోఁట్టెనుఁగులను గూర్పుల నెలుఁగులఁ గ్రోఁతులఁ బెంచి, వానిని దగ్గఱి యొడయంట్రఁ ద్రిక్కనేరాడఁగాఁ జేయు వారలయ్య? వేఁగి నాటికి నేని, వేఁగికోటికి నేని, వేఁటరా వేఁటవో నేరి కగునయ్య? రాయలకగుఁ గాక, తేండ్లకగుఁగాక. మీ మెచ్చు తెనుఁగది గడు గరిడిబిద్దె. మొదలేనిఁ దుది యేని మొగపడ దరయఁ; ద్రోవ దెన్నులు నేరుర్పర్పలేరు; నిచ్చలు సాదన సేసి నన కాక, యొనఁగూడ దేరికినిఁ దరిదాఁక వలను; బ్రదికెడు బ్రొద్దెల్లఁ జాలదది నేర్వ. నొజ్జల తఱచుగాఁ బారపడుచుండ్రు; నను బోని వారల మాటేటికయ్య? మీరచ్చ గండలయాన, నలవడని సాము సలిపెద; దాన దోసఁ గొదవనేనిఁ దోసవు నాయది కాద; నను రేఁచు వార దెప్పునఁ దమపాలు దగుఁ దార కుడువ. సిగ్గరి నేనియు సిగ్గఱి, నేను దెగియించితిని; దాని దోసముగ రోయఁదగునేని నది నాదు తప్పనఁగఁ జెల్లుఁ.

తెనుఁగు నాటను గలరు దొల్లింటి పెద్దలు నేలదయ్యాలు నా నాపాఱువారు. పాఱుల ప్రానుడులు దయ్యాలనుడుల. నాడునాఁటికి నవి నాటను మొలఁగె; మొలఁగిన బెద్దలు వొత్తమ్ములోనఁ దొల్లిఁటినుడుల నగిచ్చి చదివెదరు. దెన్నాటి కాఁపులఁ గలియఁ బాఱులకు నలవడిన దానాఁటి తెనుఁగుల పలుకు. దయ్యాల మినుకులు, పడనాట్లనుడులు దెన్నాట్ల నుడిగమి నల్లనఁజేరఁ, దొలి తెనుఁగు బాఁపల బాసయ్యెఁ గావలయుఁ. బెద్దలదగుట నాపాఱుల బాసకలయుంపి మిసిఁగొని, కాఁపులు దనియ, దొడ్డదై నాటను మెప్పొందెఁ దాను. తొంటి పెద్దలు దారెవ్వరైరివో, తమనాట తెల్లమౌ తెనుఁగు మాటలను బాఁపల ప్రాఁబలుకులవి కొన్నిఁ గూర్చి, పద్దెములుగా నల్లి కమ్మపై గివ్వఁ, దెనుఁగుఁ బొత్తముఁ జదువు వొడసూపనయ్యెఁ. బాఱులు దక్కంగ దయ్యాల బాస నొడ్డులు సదువంగ దొసవొందుఁగానఁ గాఁపుల బాసతో నాగి దీవిఁ బొదివి కలుపుడు, (గాఁపుని దాలుట కతనఁ, బ్రామిన్కు లయ్యును మయిలంది, యవియు, గాఁపు మాటల మయివడి నొప్పనాఁగ) నిడుములు మఱి పొఱయ వచ్చెడు నమ్మిగను బాఁపలు దమ ప్రాఁత కబ్బములలోని ప్రాదయ్యముల కతలు నేర్పుమెఁ దిగిచి, తెనుఁగుఁ గాఁపులకునుఁ బున్నెమ్ము పొందెఁ దెనుఁగునఁ బద్దెంబులల్లి వినుపించి [illegible]

యని నుడులను దెలియంగఁ జెప్పి, యెఱిగించి రిట్లుగాఁ బెద్దయు మేలు దెనుఁగుఁ
గావులకు నాగురువు లిడిరి. గావులకున యన నేల? బాసకును వారు దీపారుపైఁ బంత
దీర్చిరి గాదె? నన్నయఁ దిక్కనింగేతనఁ దొట్టి తొలికయిత కాండ్రెల్ల రానాఁటఁ గోలెఁ దా
రునుఁ, దమవార లొండొరులతోడ నిచ్చలెయ్యయినుడులు నొడివెడు వార లానుడులఁ
గయితంబు గూర్చుడు, నదియుఁ గమ్మగాఁ దనరేఁ గావలయుఁ జూరె. వారి కూర్పులు
నూడఁ దోఁచును గాదె చాలఁగాఁ గావులయ మాటచొప్పు? వారి పిదపటి వారలంత
కంతకును గయితమ్ము గారడి బిడ్డగా దిద్ది, కయితంబు బాసను గకవికలు సేసి, సింగార
మునకునై సిగ్గుడిగఁ ద్రావి, రోఁతయించుక లేక పాడిగడి మివిలి, బూతులు, అంకుల
వొందించి చొన్పి, లంజెలమై జిగి మెఱమెచ్చియాడి, రాజుల రెడ్లను బెల్లించి పుచ్చి,
కూర్మియు నెయ్యమ్ముగలరట్లు తోఁతేర వేనవేల్ బొంకులు బొల్లి పాడియును నిచ్చ
కమ్ములు సెప్పి తమ కరువుఁగూడు గొనుటకు నొండెను గాసుకు నొండెఁ దమకయిత
కన్నెల వారికిఁ దార్చి, బాసవెలందిని వెలయాలిఁ జేసి, వెలయాలి మటుమాయ యాకెకు
మరపి, మిఱుమిట్లు గొల్పఁగా గద్దెనెక్కించి, నేలకు సానిగా దాని నెలకొల్పి; అంకులా
డియ మేటినాఁడెమగు మిన్నయని యుచ్చమల్లిని నందొఱు గొల్వఁ, దొంటిబాస
వెలంది గటకటా క్రుళ్లి తెవులు గదిరిన చివుకులంజెయయి త్రెళ్లెఁ.* ద్రెళ్లినఁ, సోఁకుడు
దవిలినవాండ్రు వీనుఁగు నెకొల్పి మెఱుగులు వూసి, దానిఁ గౌఁగిటఁ జేర్చి ముద్దాడు
చుండ్రు. చవిగ్రోలనడియాసఁ బంటను నొక్కెద రెండినవాతెఱ; దొండపండట్ట!
రిమ్మెత్తినట్టులు నాకుచుఁ గుడుచుచు రిత్తచవులకు మెచ్చియాబ్బుచుందు రెల్ల వెంటకు
గొఱంతించుకేనియు లేక, యెల్లెడ నెప్పుడుఁ గూర్చు నమ్మదియఁ గ్రేడింతురుఱరయ్య
గ్రేఁగంటనేనిఁ. జూడుడి తెనుఁగుల నెఱిలేని నడత! తనయాలు మొఱటని వెంగళి జేడా
కఁడు లంజెనుఁ జేపట్టి తనసాని సేసి; పాటలు, సదువులు, నాఁడెమ్ము, సొబగు, గఱ
పించి, యెన్నియేఁ మెఱుఁగులు దిద్ది, తానింద్రుఁ డది రంభయని పాట పాడించి, తన
కోర్కి లీడేరెనని త్రుళ్లుచుండ, నాయెడ్డెమయివడి లిబ్బికాండ్రందు బెక్కండ్రు
రేమఱి, తెల్విదక్కి, తమయాండ్రురును మొఱటు లని తారు వగచి, కల్లమిసుముల
వాడలంజెలనుఁ జేరి, మొఱటుఁదనమును దలఁగి నాఁడెమ్ము గ్రోలఁ గడఁగుదురయ్యారే
యూయబ్బకాండ్రు! పెద్ద లీచొప్పున లంజెను నాఁడెంపు రాణిగానెన్నుచు, మగనాలి

* మ - రా - శ్రీ, జయంతి రామయ్య పంతులు గారి

దెగడి, యెక్కిరా సిది యని యేవగింప, నట్టిపెద్దల నడయు మేల్పాడిగాఁ దలచి ప్రజలయు గొనియాడ నయ్యెఁ గావలయు.

అట్లుండెనది; నిజము దలపోయుఁడయ్య. మగనాలు మెఱుఁగయిన మగనాలు గదె కాన్పు కొలము పెంపొనఁ గూర్చు కొడుకుఁ గూఁతు? నాఁడెమ్ము గలదయిన సంటుకత్తియు సంతు గోర రయ్యెదరుగా, బాఁపలేని. మగనాలు మెఱుఁగట్టె! యాకెలో నేటిమెఱుఁగట్టొక్కొ? మగనాలి తనమదియ మెఱుఁగు? మాలతొత్తైనియు మగనాలకావలచు; మెచ్చదు లంజెల మైబొల్లి మెఱుఁగు. తొడి, కట్టి, పూసినఁ గుంజెఁ బెండ్లముగఁ జేపట్టనొడును జెంచువాఁడేని. నాఁడెమది యేటిది? లంజెలన కాని మొలకెత్తి యది గెరల నోపదొక్కొ? మగనాలి తనమున నాఁడెమ్ము లేదె? మగనాలి పోఁడిమి, మగనాలిసిగ్గు, మగనాలిసారణ, మిసిమియు, సొరు, మగనాలి పేరిమి, మగనాలిపొత్తు, మగనాలిసాజంపు మరియాదసొంపు, మగనాలి నిక్కంపుఁ బరువును, బెట్టు, నివియెల్లఁ గొఱగాని వని యాగడారి, మనువు తీరెల్లను బ్రతుకు తెన్నెల్లఁ గువలంగఁ ద్రోయరె కల్ల గొనియాడి? మన లెస్స బాసయ కాదె మగనాలు? మెఱుఁగేని మిన్న యేస్ మనుదల దానన. మెఱుఁగేనిఁ దప్పు మనయదియ కాదె? మెఱుఁగు మెఱుఁగనిదాని దెగడుటయ కాని యేరు దిద్దిరి మెఱుఁగులు దానికయ్య? మరియాద దానికి గఱపంగఁగా కేమి? వాడవదినియ పాటి నేర దయ్యెడిదె? లంజెకున మరియాద నెక్కొన్నదొక్కొ! మగనాలి యిచ్చమై దిరుగునొక్కొ! మగనాలి నడతకు లంజియ నడతకుఁ గల వాసిగనలేని యెఱుకవాండ్ర సన్నపు తలపులన యిప్పాటులెల్లఁ బాటిల్లె మననాటఁ గను విచ్చిచుండు. నేటు సేయంగను నోపుదురేని, ముంగల వెనుకల నరసి కనుఁడు. యిచ్చమైఁ దిరిగిన, నిలువాడు మగనాలు సాజంపుమేరలు మీఱ దెన్నఁడును. బొల్లిమరియాదల నెడ్డెల నేమచ్చి లంజియ గడె దాటు మేర లెల్ల! లంజెల నాఁడెమ్ము సక్కటిగా వఱలు నాటను మనుదల యీచఁబోదె? యెయ్యేని నాటను మగనాండ్ర సాజపుంజొప్పు సక్కటిగాఁగ దిద్దిమెత్తు రానాట నాఁడెమై ప్రజలమనుదలయుఁ బెంపునుఁ బేరొంది కడుఁదనరుఁగాదె?

అలుగకుఁడు నాతోడఁ గలసూపు నేను విన్నవింతును వినుఁడు చెవి యొడ్డి మీరు. తొంటిపెద్దలబాస సాజంపుబాస. సొంపుమై నింపుమైఁ జదువనొనఁగూడు. వారలబడిఁ దవిలి, చక్కఁగాఁ బోక, వెఱ్ఱివెంగళి వెడఁగు బట్టుల వెరఘు వలుమణి

పెద్దకయితగాండ్రంచు, బెద్దలు వెక్కండ్రు వెక్కేండ్లు వ్రాఁసి పెక్కుశాఖలు సగివి, పెక్కుఁబొత్తములఁ జివికిన మాటలనోగిఁ బ్రోవుసేసి, పదనుగాఁ దడిపియుఁ బిసి యురుబ్బి, సంధులాదేశాలు నాగమమ్ములును, ఱాలును, నెఱసున్న లరసున్నలునిచి యన్నియు నేర్పుమైఁ గలియంగదంచి, డఁగినయాముద్ద సన్నెపై నూఱి, యుక్కుగుండులపోలె నుంటలు సేసి, వానినిఁ దడియాఱ నెండనుఁ బెట్టి, యేరుపిడకలు దెచ్చి యెర్రగా నేర్చి, పదిలముగఁ బెట్టియును గుడికలనుదాఁచి, తారునుఁ, దమతోడఁ జదివెడువారు వండుల తీపారఁబఱపఱఁగొఱికి, చవిలేని వయ్యును, నమలుచుండుదురు. ప్రాఁతగిల్లి కొలఁదిఁ గప్పు గల్లుల కవిగట్టి వయ్యేను; వాని నేఁడేరి కేని నమలంగ నలవి గా దెంత గొఱికినను. ఇట్టివియ మీరలయు మిమువంటివారలయుఁ గడు మెచ్చి కొనియాడు నెక్కొన్న నుడులు. నెలకొన్నవియయేని, నుక్కులయేనిఁ జేవకట్టెలయేని నెల్లప్రొద్దున్నె? యుక్కేనిఁ దినునట్టె త్రుప్పాడు సూరె! సేగేనిఁ దినునట్టె ప్రువ్వుసూరె! మిముఁబోని వారి కవియితమయినయ్యె; మిముఁబోని వారలు వెక్కండ్రుదుండ్రె? నను వంటివారల యెల్లయందులను. మీకుఁబోలెను మాకు మెసవఁగాదు; గదిరెడు నేవంబు; గడుపులో నఱుగక, తెగులు వాటిల్లును; గాద యితకారి.

అట్లుండెనది; వినుఁడు నా విన్నపది యింక. మూఁడుకాళుల తనరుఁ దాఁబట్టినట్టి కుందేటుకనుమాడ్కిఁ బంతమ్ము విడిచి, కీడు మేలరయుఁడు గినుక దక్కి. బాసన్న దే ప్రొద్దు, నాలుకమీఁద నాడుచుఁ బాడుచు నలరును గాదె? ప్రాఁతకమ్మలఁ గ్రుయ్యు బాసయ బాసె? యేనాటినేనియును నున్నె యీసుద్ది? మననాట నీమాట సెల్లెఁగాక. పజలనాలుక దొఱఁగి, ప్రాఁబొత్తములయంద యునికి గలిగిన యట్టి నుడులవెల్ల నుసురు దొఱఁగిన యెండు డొక్కలు గావె? పొత్తములన్నియుఁ బ్రోవెత్తి యేర్చినఁ, గ్రొందెనుఁగు సావద. పసగల్గి పచ్చగా మిసమిసలాడుచు నివురించి విరియునుఁ, గాచును, బండు; విత్తులు వెదచల్లి కొలము పెంపొనఁ గూర్చుఁ దాన మాఱి. యుసురును, బసయును గల యట్టివెల్లను మాఱకుండఁగఁ బోవకుండఁగాద. " దేశభాష" యు " మాతృభాష " యటంచుఁ బొగడెదరూరక బూతులు వోలె. మీమెచ్చు ప్రాఁదెనుఁగె " దేశభాష "? మీమెచ్చు ప్రాఁదెనుఁగె " మాతృభాష"? యేదేశమున వారు మీమెచ్చు తెనుఁగును నోటను బల్కువార రసిచెప్పుఁడ. ఎయ్యేని " దేశము"నఁ బజలు నుడువనిది " దేశభాష" యటంచు

బేర్కొనఁబడునె? ప్రాఁతకమ్మల నుడులు వావనికి నుగ్గుతోనే "మాత"యనుఁ
బోయఁ గని మెఱుగ మయ్యా. మాటన్నఁ, బలుకన్న, నుడియన్న, నేమి? సదువన్నఁ,
బాటన్న, బాసన్న, నేమి? నాకు మీతలఁపులు దెలిపెడు నులివు; మీ వాత వెలలి
నా వీనుల కెక్కుఁ. జేతులగివ్వంగఁ గన్నులనపడునది బాసయె? యది బాసజాడ గాక.
మెయ్యేని నాటను నెయ్యేనిఁ బెద్ద లెయ్యేని చొప్పున మాటలాడెదరు, నలుగురికి
నానాట నదియ చొప్పడును. బిడ్డలింటింటను దలిదండ్రులాడు మాటల నేర్తురు గూడి
నుండుటను. దల్లియుఁ దండ్రియు మొఱటులయిరేని, బిడ్డలమాటలును మొఱటుల
యగును. పెద్దల బిడ్డలతోఁగూడి యాడు పిన్నల బిడ్డలును మేల్నుడియ నేర్తురు. పెద్ద
లతోఁ గలసి పనులు సేయుదును, బిన్నలు నేర్తురు వారలయ నుడుల నొండొండ్ల తలఁ
పులు నొండొడ్లు నెఱుఁగంగ నిదియ యెల్లెడ మేటి పాడి గాదె! పలుఁగొలములను బుట్టు
బిడ్డలు బడులలోఁ బెద్దల నుడి నేర్చి యలవర్చికొనరె? బడులలో నొజ్జలు పెద్దలతోఁ
గూడి మెలఁగుదు, వారల యాడు బాస గఱతురు; నేర్తురును గఱపంగ నొడ్లకు. బాఁపలు
గానిండు, వెఱలు గానిండు; చదువు మెఱుఁగులు గల్గు పెద్దలబాస వీరు వారును
నాక యెల్లరికిఁ దెలియుఁ, గాఁపులకేనియు మాలలకేనిఁ. బెద్దలనుడులగుట మెత్తు
రెల్లరును; వలతురు నేర్వంగ నెల్లరువానిఁ; జుల్కఁగా నేర్వంగ నోవుదు రెల్ల, సా
జంపు వరుసను, వీనులవినియు నోటను బలుమఱుఁ బల్కి-పల్కి. యిదియ కదె యెల్లె
డలఁ బాడి బాసలకు? నిట్లుగాఁ బిన్నలు సన్నలెల్లరును బొందుగాఁ బెద్దల నుడుల
నుడువంగఁ, బొందుగాఁ బెద్దలనుడుల వ్రాయంగ; నోటి మాటలు, సేతి వ్రాలును,
గమ్మ చదువులు, నొక్కమెయి సమకూడియుండ; మఱి యేమి గల దయ్య మనకుఁ
జెప్ప? విద్దె యెల్లడ నలమికొని యెసక మెసఁగు. నిదియ నుఁడి పెఱనాట్లఁ బాడి సదు
వులకు. వినరొకోయీమాట మీరలెన్నడును? బడియొజ్జ నాలుక వలికిన పలు
కులు సెవి మెచ్చి సరియనఁ, గండ్లు దప్పనఁగఁ గన్నులు బాసకుఁ బెడనెల లొక్కొ?
యీ తెనుఁగు నాటను ననువంటి వార యేడఁ జూచిన నుందు రొజ్జలనుపేరఁ. (బొట్టకూ
టికనుండు, తప్పేమి దాన?) వీర కదె వేనవేల్ విల్లలచేత బడులలోఁ జదువులు సది
వించుచుంట? మీ మెచ్చు ప్రాఁదెనుఁగు నేర్వంగనగునె యీయయ్యవాండ్రకు నేరికి
నేని? (నొకరిద్దఱుండ్రుపో నేర్చినవారు; గడనయె వార లీ మొత్తమ్మలోన?) మన
తెనుఁగు వారట్టె యిన్నాఱు "లచ్చ"లయ్యును, నూర్వురకెన మండ్రయేనిఁ దమపేరు

వ్రాయంగ నేర రమ్యెదరు. అక్కరాల్ నేర్చిన వారిలో నేని, వేయింటఁగాదువో పది వేలలోనఁ బ్రాఁదెనుఁగుఁ జదువుఁగలఁ డొకఁడేని యున్నె ప్రాఁదెను గేడనేన్ బలుక వినరాదు ; ప్రాఁదెనుఁగు నేర్పువారరిది నాటఁ; బ్రాఁదెనుఁగుఁ బొత్తములు సదువంగ నేనియు నలవిగా దెల్లరకు నక్కరాల్ రామి. నట్లయ్యుఁ, బ్రాఁదెనుఁగ! ప్రాఁదెనుఁగ! ప్రాఁదెనుఁగ! వలయుఁగా కొండెద్ది వలవదం డ్రీరు. మీమాట లేటివో యించు కేని యు నాకుఁ దెలియంగ రాదయ్య పరికించి చూడ. నిక్కమ్ము సెప్పెదను వినుఁడోపి మీరు; నన్ను నలుగక,నాకుఁ దప్పొసైచుండు. నేలవేల్పులు నాఁగఁ బఱఁగు బాఁపలలోన చూడంగ సాఁబాలు సదువులేర, యోనమాలేనియుఁ గఱవంగ నోప కవధానినంచును దయ్యాలపాట వ్రాఁతది గడమ్ముట్టఁ బాడంగ నేర్చునట్టేఁడు సిగ్గఱి కాఁపుకడ కేగి వేఁడును గమ్మోండు గివ్వుమని వాని. గిచ్చినదాని పైఁ గై వ్రాలు సేయనేనియు నేరండ మనపాఱుఁ బెద్ద ! సీనారె పెఱవార లిది వినెదువారు ? ఏలబాఁపలు పెద్దలని పాడుకొంట ? ఏల తెనుఁగులు మిన్నలని పొగడుకొంట ? ఏల బొంకులు వల్కి నిక్కి సీల్గుటలు ? ఏల రిత్తలు సెప్పి విఱ్ఱవీగుటలు ? బలెబలె ! మన తెనుఁగు వారార్యులోటు ! బలెబలె ! మన తెనుఁగు వారాంధ్రులోటు ! బలెబలె ! యాంధ్రులు నార్యులోటు ! అయ్యారె ! తెనుఁగది యార్యులబాస ! అయ్యారె ! తెనుఁగవి యాంధ్రులబాస ! పెఱవార లెల్లరు హూణులు మ్లేచ్ఛులు, యవనులు, తురకలు, మాలవారట్టె ! చూడుఁడి తెనుఁగులు ! చూడుఁడి బాఁపలు ! గనువిచ్చి కలయంగ నరసికొనుఁడు. నుడులను బట్టి యీర్ మానిసి కొలముల నేర్పరించితిరేని మన తెనుఁగు వారిఁ గోయలతోడను నెఱుకుల తోడఁ దగఁగూర్చి మఱి చెప్పవలయుఁ జుండీ. యాధ్రుల మ్లేచ్ఛులని యార్యుల పేర్కొనఁ దెనుఁగు లాంధ్రులయేని, మ్లేచ్ఛులకారె ? హూణులు నాఁగ మీసెగ్గించువారు, మ్లేచ్ఛులు నాఁగ మీ యగడారువారు, యవనులు నాఁగ మీ పదరెడువారు మన నేల సానికి మగలకారె ? వీఁకేల యిఁక మనకుఁ, ద్రుళ్లంగనేల ? బలిమిమైఁ గలిమిమై మఱునాఁడు నాఁటికిఁ బెంపొంది పలునాళ్ల గండంద్రు గారె! హూణుల కానిండు, మ్లేచ్ఛుల కానిండు, నేలమ్మ మగలను నేలఁ బుట్టువులు దముఁ గన్నతండ్రిగాఁ దలపంగవలయు ; వెన్నునివలె వారిఁ గొల్చుటయ పాడి. యట్లుగావుటఁ జేసి తెగడంగఁగాదు. వీరేడ ? వారేడ దోమయేనికల ! యేయూరికే తెరవేటి యుద్ది ? మన చొప్పు దాతల పేరుల చెప్పి, మనమాడ్కిఁ దాతల చెయ్వులు చెప్పి, వేద

బింకమ్ములో మిటిమిట్టిపడరు. దమ చేయు పనులచేఁ దాతలపేరు బెళకొంది బెలయుంగఁ జేయువారు. దటీఁమును దెన్నును దమ్మును నొరులను జొప్పా దప్పక యరసి మేఁసువారు. దమయునుఁ బెఱవారి బ్రదుకు మేలగు పొంటె నదనున కనువగు మయివడి నరసి, క్రొత్తబైసులఁ బెంపు సముకూర్చుకొండ్రు. గలకాల మొకపాడి, యెంత మేటిది యైన, నన్నిటఁ గూర్చునె పజకు నొకచొప్ప? పలుజాడలను బట్టి మాఱేఁడుఁ బజనడ. నడయ మాఱఁగ నెఱియు మాఱకున్నె? నడవోలె నుడియును మాఱుటఁ జేసి, క్రొన్నుడియ మేలుగా మెచ్చి నుడివెదరు; క్రొన్నుడియ మేలుగా వ్రాసి చదివెదరు. వారి వంగడములోఁ జదువనివానిఁ గంటిలో నలుసట్టిఁ డని యేవగించి, నాలిముచ్చుగఁ జూచి దరియ నీరేరుఁ; బనిగొన నట్టిని జీరర వేరును. గొడగవాఁడేనియుఁ, గటికవాఁడేని, వ్రాలు వ్రాయఁగ నేర్చుఁ; జదువంగ నేర్చు. బానిస మేనియు, బానసమేనిఁ, జేయంగఁ గాదువో యేయింటనేనిఁ జదువను వ్రాయను నేరని కుంక. వారు వీరననేల, యించుమించుగను జదువని మగువయుఁ జదువని మగఁడు గానంగ వచ్చుట గడునరిది సూరె. మనయట్ల వారలు సదువులు రాని కూళుల కాల్గడిగి నీరు ద్రావుదురె? మనయట్ల వారలు సదువులు రాని వెడగుల నెత్తిపై నెక్కించుకొండ్రె? మనయట్ల వారలు సదివిన మగనాండ్ర నగి, యాడిపోసికొని కేరడింత్రె? యేను దెనుఁగుల కుద్దిబీరములలోను, డంబుడాబులలోను, డాటోట్లలోను, డక్కుల, డెక్కుల, నిక్కులలోను? జాల్చాలు నీఁకనేని మిన్నకుండు దమ: కొరమాలి కోఱడము పాలు గానేల? తెనుఁగు వారలలోన నిద్దఱ కొకఁడేనిఁ జదువకుండినఁ బోదు మొఱటుపేరు. మన తెన్గువారిలోఁ బాల్గొందరయ్య? నూర్వరకు ముప్పర! వారిలో నేనిఁ జదువుగలరరిది. వ్రాఁబల్కు నుండి కడుఁగడిఁది; గఱవంగఁ బట్టదందఱకు.

మనలోన మిన్నలు నోటనుఁ బల్కిన పల్కులు మొఱటనుట మన పిచ్చి గాదె? వారాడు మాటల మన మాడెదము కాదె? వారాడు మాటలు మనకు వ్రాయంగఁ గాదు గాకేమ వినుఁ గాఱు లొక్కొ? తొలుదొల్తఁ దెన్నాటి కాఁపుల పలుకులఁ గయితమ్ము గూర్పంగఁ దొడఁగిన యపుడు మొఱటులో కాక యవి సొక్కంపు నుడులో! యది మీకుఁ దోఁపదె? తలపోయుఁ డేల యీఱతాఱ తలంపుల బీఱువాఱ? బాఁపలు మున్నుగా మాటలు పుట్టించి కమ్మపై గిర్వాగాఁ దెనుఁగయ్యె నయ్య? బాఁపల కంటెను ముందరఁ గాఁపులు వల్కరె ప్రాఁతలు దెనుఁగు నుడులు?

దొంటిపెద్దల కట్టి యఱమఱ లున్నె? తొంటికాఁపుల పలుకఁ గొనియాడ [illegible] యేనాఁటిపెద్దలనుడుల నానాఁడు మేలుగ నెన్నుటయు పాడి యెల్లెడల? నీనాఁటి తెనుగులలోనందుఁ బెద్దలు గడువింత గదురంగఁ దమనుడులుఁ దార మొఱటని పృనిక వట్టి రట్టె! తమ బాస లెస్సయ యనుచుఁ, గడుఁగిన్క నదియేమొ కీడుగా మదిఁ జిత్తగించి కయ్యమ్మునకుఁ గాలుద్రవ్వుచున్నారు! నగుదునో, వగతునో, యోయమ్మచెల్ల! పేరోలగమ్మున రాజులు ప్రెగడలు మాటాడు మాటలును మొఱటు లగునె? రచ్చతిన్నియలలో నంగళ్లలోను దీర్పరుల మాటలును మొఱటుల యగునె? "బాగత"కత సదివి విప్పి వినుపించు నాయయ్య మాటలును మొఱటు లనఁ జన్నె? ప్రోఁ పెద్దల మాట లవి మొఱటు లౌనొక్కొ? బడియొజ్జమాటలును మొఱటు లయ్యె? మీరు నుడివెడు నుడుల మొఱటులయ్యె, తెనుఁగుఁ జదువుల రచ్చఁ దీర్పరులరె? యన్నిట మిన్నలు, నుడిన యటె మొఱటు! వా యోడు; నాఁగాదు; నాన గదురు! సరె, పెద్ద లెల్లర మాటలు మొరలేని, రచ్చగండల ముతకనుడి యాడు నంత నాన గండల యేని, మఱి వంత యేల? పొట్టగోసిన నొక్కయక్కరము లేని మొఱటుఁ దెనుఁగులు, (గాఁపులు, వాఱులెల్ల) వాని నేర్వంగఁ దప్పేమి సెప్పరయ్య? వలవ దందురు నేటు వాటెల్లి నట్లు? యేటి దీ పిచ్చి? మీనుడివెడునవి దక్క యే నాఁడో చచ్చినవారి నుడుల మేలంచుఁ దలఁతురు! సచ్చినవారివ మేల్నుడు లేని, బ్రామిన్కలన గివ్వారమ్యోద రే లవిగావె గడు మేలు? ప్రాఁదెనుఁగుఁ బొత్తములు దద్దయు నగ్గింత్రు; ప్రాఁదెనుఁగు బొత్తములఁ జదు వెల్లనున్నె? ప్రాఁదెనుఁగు నుడి వెద్ద మెత్తురు; దలఁపులెల్లను దానఁ దెలుప వలనె? క్రొత్తకోడలు వోలె నరగలి గొనరె లెస్సగ నలవడని బాస నుడువంగ? నడుగడుగునకు మాట దడఁబడఁ బలుకుట గలు గల సనిగల నేమక వ్రేఁచి, వ్రేఁపుళ్లు నమలంగఁదొడరుట గాదె? ప్రాఁబాస వ్రాయు టది యేటి కెదు రీత. ప్రాఁబాస వెలలింపఁ బ్రౌనుడు లేదు: నీరు వెలలిన మొసడి నేపియ వట్టు. చెట్టుఁ దొఱఁగినఁ బూలు గంపులేవవు; వానఁ దేనె యివుర నీఁగ సొరదు సూరె; నుడులాడ, నోరూరకుండిననాఁడు, నీళులింకిన మడువు మీలట్ల నుడులు. నిచ్చమైఁ బొత్తూర రేలు గ్రుమ్మఱఁగఁ బ్రౌతూర నను వగు నట్టులగునె? చిన్ననాఁటను గోలె మెలఁగెడు నింటిలోఁ గనుమూసికొని యేని వడిఁ దిరుగువచ్చు; నడిరేయి నేనియు, నడఁగూడు నలుగడల; నలవోకయును బోలె, నరవాయిగొనక,

కనులెల్లఁ జక్కఁగాఁ బచరింప వచ్చుఁ. బనివోలె నుడియును నలవడక యగపడద;
...గపడక కడగండ్లు మెండుగాఁ గూరుఁ. గడగండ్లమారులు గడగండ్లు వలసిన
నెల్లను పలుకరె వానిఁ జెప్పుఁడ? వలచిరయేనియుఁ గడపంగ లావె? యొప్పువారల
యేఁ నీర లిసుమునన జిడ్డుఁ, గండ్లల నొలిచి తడియుఁ దివ్వ, నానుఁ డాపో బమ్మి
యేపారుఁడయ్య. ప్రాఁదెనుఁగు వలతురేన్ నేర్పుఁ డడ్డది? మీకింబుగా జదివి
కొంద్రుగాక; యెల్లర నరికట్టి యదియ చదివింత్రె? నేలను దొర్లుచుఁ గాసి ప్రయ
గలకుఁ బోవంగ నియ్యయేన్ బొందు; గడ్డది? వెఱల నంకిలివెట్టి, "యురలక
పోఁగాదు; పొగబండి నెక్కినన్ బున్నెమ్ము లేద; పెద్దలనడ సెడు"నని బెట్టిదంపుఁగట్టడి
సేయుమని తేనిఁ గొనకొల్పఁదగు నయ్య? యెల్లరు నోపరయ్యెదరు. దొలుతను
బడులలో నొజ్జలు నేఁటివి సదువులు సవిసూపి కొండకలకు నేఁడు నాటను బజ
బ్రదుకు మందలకు వలయు చదు వించుకయుఁ గఱపంగ నెగ్గె? కఱవుచేఁ బసిగొని
చానున్నవారికిఁ గూటి నీళ్లించుక వోయఁ గీడె? "ఎంగిలి; వలవదు. కాఁడి గా దాన.
బాఁపల పోలెను వలయును మెసఁగఁ. బ్రాలకుఁగా మీరు ఱానేల దునఁగ దొరఁ
కొనుఁ డింతకుఁ బండు; మీరుఁ గుడుతురు; 'వార్చుఁడ'ని పట్టువఱచుదురె? నేర్పు
గలరరు; మీకుఁగాఁ బట్టుఁగాక; దాన నతఁగుల పసి యాఱునయ్య? కొలఁదిమె
వారికిఁ గడలిని ద్రచ్చి చవిఁ దిగిచి క్రోలంగ దయ్యాలపగిదెఁ? గొల్లొసదులకు నున్కి
పట్టవు మడువును జొత్తెంచి నీళ్లాడ నెల్లర కగునె? తెనుఁగులలోనందుఁ జదువుఁ
గడునెద్దడి గావుటఁ, బ్రాఁదెనుఁగు వలను గాద. యేలిక లిప్పుడు దయనేసి యూరూర
బడు లుంచి యెల్లరకుఁ జదువుఁ గూడిడఁగ నున్నవారఁట; మీకుఁ బ్రాఁదెనుఁగు బెడ్డ
లాకూటిలో వైవఁ బాడియె? యకట! యావంతయును లేద వంత యా దెస మీకు.
మాలలు వలఁతులె మీచదువు గఱవఁ? బ్రాబాసఁ దగులఁ బడ నేరికేన్ లావే? ప్రాఁదె
నుఁగు సదువంగ కొందఱు గలరేనిఁ, బ్రాఁదెనుఁగు వ్రాయంగ నేరికగునయ్య? యిప్పటి
యేల్బడి చొప్పును బట్టి, మనుదల యెల్లను వ్రాఁతనయ్యెడును. వ్రాయను జదువను
నేరని వాఁడు సేయఁజాలఁడ యెట్టి పనియేని నేఁడు. ప్రాఁదెనుఁగు దొల్లిఁటి పెద్దల మా
టేని, గ్రొందెనుఁగు నీనాఁటి పెద్దలమాట. యెప్పటిమాటలున యపుడ తెల్లముగఁ
దెలియును. తెల్వికివలయు నమ్మాట యెల్లరకు నలవడిన మాట గావలయు. పెఱయవి
యిప్పనికి వెరవు లేవు. వలయునది తెలివు గా కులి వౌనె? నుడులకెల్ల నులివు బొంది;
తెల్వి సుఁడియుసుఱ. యులివు సెవి గ్రువ్వఁగాఁ దలఁ దూఱుఁదెల్వి. పుత్తెనిండుగఁ దెల్వి
వొంగారకున్నఁ జెవికి విందుగ వాత నుడి వెడలునొక్కొ? ప్రామిన్కు లేనియుఁ గ్రొమ్మి

నక్కు లేనిఁ, దేటగాఁ దలఁపులు దెలియరాకున్నఁ, బసలేనిమాటలు పదివేలవేల? ఢఁ ఢబ - ఢుఃఢుబ - బడబడలు గావె? తెనుఁగు నాటను జదువు వెంపొందకుండఁ గీ. [illegible] మూడెనోచుండి కనువిచ్చి. తెనుఁగునాటను బాస దికమకలాడి పాడయ్యెఁ! బాసతోఁ జదువును బ్రదుకుఁ! గడుఁగీడుగా దోఁకొ చిత్తగింపఁ?

ప్రాఁతల మేలంద్రు పెద్దలు పల్కువారు; మాటమాత్రము; యేరునోళ్లరు వాసిక్కు నూరువల్లెలవారుఁ బెద్దలు విన్నలు, నెల్లరుఁ గ్రొత్తల కోరుచుండెదరు. పూడ్చిన పాతులు ద్రవ్వి వెలిపుచ్చ నలవియె యెల్లరకుఁ? బుచ్చినన్, వెగట! ప్రాఁతనాణెములు పెద్దల పేరెన్నిప్పి యమవస నేరు నీ, దీవింత్రె పార్లు? ప్రాఁతదుర్గాణులు సాతునకుఁగ నుప్పాగల్లేనియు దొరకొనఁబడునె? ప్రాఁతత్రోవల నేఁడు గాసికిఁ బోఁజన్నె, కాల్నడనేనియుఁ గమ్మిబండులనుఁ? బ్రాఁత తేపలఁ గడలిఁ గడవంగఁ జొత్రె? పొగబండి వాగయోడ నేఁడుజ్జగింత్రె? ప్రాఁతపాత్రాలలోఁ జేర్కొన్న ప్రోలుల తొల్లింటి వాసియు వన్నెయుఁ జెన్ను నేఁడు సూడఁగఁగాంత్రె యరసియు నేఁడఁ? బ్రాఁతకొత్తలఁ బసులఁ గొలిచియుఁ దూచి కోమట్లు బేరంబు సేయఁ గన్రె? ప్రాఁతాలఁ జెక్కిన యక్కరా లిపుడు సక్కంగఁ గాదువో చదువంగనేని; వానిన నేఁడునున్ గివ్వఁబూనుదురె? తొంటిబిరుదులు నేఁడు పలతురె దొరలు? బంట్రౌతులని వారిఁ గొనియాడఁ దగునె? జగనొబ్బగండడన నేత్రేఁడుగులురు? నెవఁడిప్పు డోయంచు బల్కుసుంకరియన, దళవాయి యనగను, జంగిలి యనఁ? వెట్టరె మొగమునఁ జప్పటు లటు సీరఁ? దొంటి యట్లిప్పుడు సాని యందురె తల్లిఁ? దొంటిబాఁపల పగిదిఁ జియ్య దినఁ దగునె? త్రొంటిపాడినిఁ బట్టి తనయాలి నొడ్లకుఁ బున్నెమ్ముపొంటె నిపు డెరవీఁగఁ దగునె? పాపలు లేరని యేరేని యిపుడు బాఁపలకడ కంచి పుత్తురె యాంధ్ర? తొంటిపోఁడిమిఁ గూడుఁ గుడుములుఁ గుడుతురె? ప్రాఁతమైవడిఁ దొడఁ బూయఁ జన్నె? ప్రాఁతమడువుల నిపుడు సీల్లాడఁ దగునె? ప్రాఁచినీళుల నేరు గ్రోలరు సూరె! తొంటిపెద్దలు వోలె నేఁడు సీరలు దాత్రె) నెత్తిపై, నొడలిపైఁ, దోలు, నారలును, గత్తళాలరికట్లు వావడాలు? ప్రాఁదొడవు వలతురె గోతు లీనాఁడు? తొంటియట్టుల పోటుబంటులు నేఁడు నుండసురియలు గొని పోరెదరయ్యో! పగవారు మన నాటిపయిఁ దాఁకుదేరఁ దెనుఁగు బంటులు లేచి తెగియించి నేఁడు విండులకోలలయు గుదెలయుఁ దోడఁ బగవారి బారినిఁ బడకుండఁ జేసి చెట్టకు దొలఁగించి, సేగి గూరకయ, నేర్తురె చెప్పఁడ నేలఁ గాఁపాడ? ముంగల వెనుకలఁ జూడంగ నేర్పుగలరని మీమెచ్చు ప్రాఁబార్ల పాడిఁ దవిలి తగవులు నేఁడుఁ దీర్పంగఁ దగునె? ప్రానుడులు గలచిన పాఱుని మనుమలు పలుకరయిరది యేల ప్రామినుకు లిపుడు? దొంటిపెద్దలు గొల్చు వేల్పుల నేఁటి పెద్దలు గొల్వంగఁ గానంగరాద. కువలిన గుడు

గూడని పనులు బాఁపల నల్పుదురు పాడియ తక్కి. యేరుపడముల నల్లవో దచ్చి
! వీననుఁ బొమ్మలు గ్రైనేసి గొల్వర. తారకాణింపంగ నిది యొంచ చాలుఁ
ప్రాఁతల యొకఁ గల గుజి యెంత వట్టా! ప్రామిన్కు వల్కని దుగపుట్టుకయుఁ జిచ్చు
నిచ్చనేల్వని గెస్తుఁ జెడుదురన్న పాడి యెల్లెడఁ దోఁచుఁ ప్రాఁబొత్తములఁగాక, యేరేనిఁ
బొటింత్రె యాపాడి నేఁడు? వేల్పుల టెంకులు, వేల్పులకొల్వు, వేల్పుల బాసయు,
వేల్పులయాన, బాపల బాసయు, బాపలపాడి, తొంటి పెద్దలబైసి, యివి యెల్ల
మాసి పరియ, నించుకేనియు నుజనిపార్లెట్టిఁ, పెలుకుజు చీప్రొద్దు, గుదగుదలాడుచు,
బురపురఁ బొక్కుచు, జాలిఁ గూయిడుచు, బడలు సాలఁగఁ బడి వనరుచు నుంద్రఁట! కట
కటా! యేలొకో యరయుఁడయ్య! “తెన్నాటి-కాఁపుల ప్రాఁదెన్గు ముత్తవ్వ ముది
సిఁడుఁ జివికియుఁ బరిసెఁ గాన నెందు డొక్కను బూడ్చియుఁకఁ దన్పఁదగు దాని;
నెల్లరు వలయుఁ గ్రొమ్ముద్దియఁ గొల్వ”నని తూఁటలనిరఁట చెవి సూఁడఁగాను! బెద్దయుం
బ్రొద్దయ్యెఁ; బెద్దముత్తయిదువ. వాలాయమున కింతవగఁగుంద నేల? పలుకు ముత్తవ
లెల్ల రనఁటులు వోలెఁ బిల్లలఁ గన లావు కొకువోరె?

తెనుఁగు నాటను గల పెక్కూరువల్లెలు వేరులు మాఱియుఁ దనరు నిపుడు. దొంటి
పేరులు గొన్ని రాగి పట్టాల, ఱాలపైఁ గానంగ నయ్యెడుఁ గాదె? ప్రాఁత యక్కర
ములు సదువంగ నేర్చిన యయ్యలు సెప్పంగ వాని నేర్చి, యిపుడు వేర్కొన్నచోఁ
దెలియఁ బడునె యా యూళ్లవారికే? బొత్తపులనున్న యిప్పటి పేళ్లవి గ్రొత్తవి
గావునఁ దప్పని వానిని ద్రోచిపుచ్చి, ప్రాఁత పేరులు నేర్చి మగుడ నచ్చొత్తి, బడులఁ
బిడ్డలచేతఁ జదివింపమేలె? యొకయూరి గామిడికిఁ గమ్మొండు గిచ్చి, కమ్మపైఁ బ్రాను
డియవ్రాసి యంపెదరె? “యంచెల” వారది యంచిపుచ్చుదురె? లెంక నొక్కనిఁ జీరి,
ప్రాఁత పేరది సెప్పి, యొక యూరికేగంగఁ బనుచుడు, వాఁడు “నేనెఱుఁగ నదియేటి
దేడనున్న”నఁడె? క్రొన్నుడి ముతకని నేఁటిపేర్వాలుక మీనాల్క యాకొనమి, మొదల
మేల్ నుడియ పల్కి, వెంబడి మీరు పని సక్క నెఱవేఱఁ గ్రొన్నుడియుఁ దెల్లముగ
వాక్రువ్వవలయుఁ; బ్రానుడి పద్దెంబు మున్నుగాఁ జదివి, పదపడిఁ దేటగాఁ గ్రొందెల్గు
వల్కునయ్య వారట్టుల; మేలు సూరె! సుంకరు ‘లంచెల’ యెకి మీఁడు, రచ్చతీర్పర్లుఁ,
గాపర్లు, బడియయ్యవాండ్రు సుద్దిగా నూళ్లుల ప్రాఁతపేరులను నేర్వంగఁ గట్టడి సే
యుమని జేని వేఁడంగ వలయును. జుండి తడయకయ. ప్రాఁబొత్తములు మీకు దొర
కొన్నవలె గొన్ని. యందుల ప్రానుడులు మన మెఱుగనవి యున్ననవియును దివిచి ప్రో

వెట్టి, బడులఁ బిల్లలచే ముందుఁ జదివింప నురును! దానికిఁ గానొకఁడు గట్టడి సే దొరలకు-మీరలు సెప్పి పుచ్చి. ప్రాఁత పట్టాలలోఁ గొన్నిటియందు నూళులెల్లఁ నేర్పడి యున్న వెన్నియో; యవి యిపుడు దెలియంగఁగాద. యట్టి యందొక కొన్ని నల్లిండ్లుగాఁ జేసి యొడయరు మనరచ్చఁగ, వాని నేమి సేతుము రిత్తపేరులు నేటి? ప్రాఁత పొత్తములందు మందుల ప్రాఁకులఁ బేర్లున్న వానిని బేర్కొని మనము బోయి వానిని జీరి వానిఁ దెమ్మన్నఁ దేరంగ నగునె? తేఁ, దెలియఁ జన్నె ? ప్రాఁతపురాణాలఁ బేర్కొన్న నాడులు, ప్రోలులు, వీడులు సరి పోల్పనగునె ? ప్రాఁజిత్తరువుఁ బట్టి చెన్న పురి నిపుడు వీధులు, నిండులు, నంగళులు, బడులు, రచ్చలు, సావళ్లుఁ గొలువు కూటములు నరసి క్రుమ్మర నగునె కాఁపులయట్ల ? తొంటి పడగలనెత్తఁ దొంటి పజలట్ల పోరికిఁ బఱతెంద్రె నేటి పజలు ? దొంటి యట్టుల నేఁడుఁ జిందమ్ములొత్త మాఱొత్తుదురె యేరు నుద్దిగాఁ బోరఁ ? దొంటియట్లిప్పుడుఁ గై వారములు సేయ, నగరె యెలరు నన్ను వెట్టి వెడఁ గనుచు ? బాసలు నిట్టివ, ప్రాఁతలుఁ గ్రొత్తలుఁ; జేతి గీతలు, నోటిపలుకులు నుండి; సైగల. యవి వేనికై యమరి చెల్లు నాగుట్టు ముందరఁ దెలియ రాకున్న, రిత్త సైగలఁ గోర్కులుప్పతిలునె? ప్రాఁతపురాణాల నేటి పజ బ్రదుకు గానంగ రాదవు గడముట్ట నెల్లఁ; గ్రొన్నుడు లీరలు గొఱగాని వంద్రు; ప్రాఁబొత్తముల వలయు నుడులెల్ల లేవ; నేఁటి బ్రతుకును జెప్ప నుడులెవ్వి సెల్లుఁ? ప్రాఁత పొత్తములలో లేనివి యయ్యెనేని క్రొత్తలు గూడునని యీకొంటిరేని, నేరు-గొలఁదులు సెప్పుఁడ ప్రానుడి ప్రోవు గెలగించి వలయు నుడి ద్రవ్వితివ్వ ? బడులలో బిడ్డలును బ్రానుడి ప్రోవులు వరికించి రోసి మఱి మొగపడకున్నన నేఁటి మాటలు గివ్వవలయు నంద్రె ? బాపురే! బమ్మకేనలవిమె యటు సేయఁ ? జదువర్ల నూర్వురఁ జాలించి మీరలు ప్రాఁబొత్తముల నుడులు వెడల వైవింప నవి నేర్చి బాసాడఁగలఁడె యల నలువ? వేయేఁడు లగుదెంచె నన్నయ యేగి. నన్నయనుడులెల్ల మాఱకయ యున్నె ? ఈ కమ్మలో నున్న వెన్నియో మాటలు నన్నయనుడులేనిఁ దెలియఁగఁ బడునె యిప్పు డీ రాజేంద్రవరమున వారు ? మీరు వోలెనుఁ గాద యెల్ల రవి నేర్వఁ. బ్రానుడి నేరని వారితో మీరు మనఁబోవక పోవరాద కాదె ? పెఱవారి నిచ్చలు మాటాడు నుడుల నాడకుండఁగఁ బోవకుండ నగునె ? వారాఁగవలఁతులు వారు మాఱక యుండ నే రాఁగి కట్టుదు రెల్లర నాల్కలీతోఁపు మీకెపుడుఁ దోఁప దొక్కొ ! నుడి మాఱునని మీరు నొగిలెద రేల? మీరు మాఱక జాలువోలె నుండెద రె?

ఇంకను వినుఁ డయ్యా విన్నవించెదను మార్పులు దెనుఁగుల మనుదలలోను. ...ట్టులు దాఁటి యట్టివి గావ. కొఱముట్లు గ్రొత్తల యేడఁ జూచినను. బ్రోయాలు గుండలుఁ గట్టెయుగపలును గైఁ బట్టనోడును గూడు వండఁగను. నెల్లికాయ లంచుఁ వచ్చి నిష్పాదవఁజేసి ప్రోయిని గుంపటినిఁ జిచ్చు వెట్టెదరె? ఇంటను వెలపలరేవు దాఁడంగి క్రొత్తల కదె కందు మత్తమిలు దనుకఁ? గాఁపుల పనులిపుడు బాఁపలు సేయఁ గాఁపులు నడతురు బాఁపల యట్ల. క్రింది కొలమున వారు వల్వారు నేఁడు గొలువులఁ బెద్దలయి కుదురు కొనఁగఁ, బడులలోఁ జదువులు సెప్పుచునుండ, రచ్చలఁ దగవులు దిద్దుచునుండ, బాఁపలు వారల యండఁ జేరెదరు. తొలి నేల దయ్యాల గుఱుకొని చేసిన కట్టడి మివులంగ నడచినయట్టి కాఁపుల బాఁపల నంకవిలాసు నునిచి వారిచే దండువుఁ గొనఁగ వలదె? కటకటా మాటలు మాఱిన కతనన కడలేని వంతను గుండెడు మీకు గుండెలు వ్రక్కలు గాకుండఁ బోకుండ నగు వెట్టులయ్యా, మీకట్టెదుటఁ ద్రెల్లె వేల్పులు బాఁపలు సేసిన బైసి? యిమ్మెయిఁ బ్రాఁతలు వరిపరి తెఱఁగుల నెన్నియో మాఱియు మాసియుండంగ, నాప్రాఁతలకుఁ బేర్లుగానున్న ప్రానుడులు నవియును మాఱియు మాసియుఁ బోయెఁ. బ్రాఁత సరకుల పోవ, సరకుల పేరు మఱచుట వింతేటి? యిది వింతగాక: నీ మార్పు వాలాయమని యెఱుగ రామి వలనొండె వెడఁ గొండె నరయుఁడయ్యా. అలగొంతి తొలిపట్టి యేపిని దోకొని మింటికి నేఁగువాఁ డాలితోడఁ దమ్ములుఁ గూలుఁడు, నుఱకయ వారల డొక్కలు డిగవిడువ, వేల్పులదొరయుఁ బాడియె నావుడు, జముబిడ్డ నాఁడె మిక్కిలి మనుకుక్క వారి డొక్కలకని? పాడివలనన పుట్టి, పాడికి నెలవయి, పాడిఱేఁడనఁ బేరు గ్రువ్వఁబడియు, మిన్నేటి మగనికి ముని మనుమఁడయి వెలిఁగి, మిన్నేటి పట్టిచేఁ బాడి గఱచి, పాడి గనఁజాలఁ డొకో? కని సలుపఁ డొక్కొ?

ప్రాఁత చదువులు గొన్ని వెక్కెండ్లు వూచి పాతుడు వడుడును బరివోయి యున్న. గుద్దళ్లు గొని మీరు నేఁడు బ్రొక్కలు సేసి యెలుకల మెట్టలఁ ద్రవ్వి, తడవి, దొరకొన్న యెమ్ములు గొన్ని వెలివుచ్చి, యిదిగో తొల్లిఁటి బాస వెలఁది నా నాకె యుసురంది తకతక నేల నాటాడి యెల్లర నాల్కల నెక్కె నొక్కొనె? ప్రాఁతనుడులను నున్నె పస యెన్నడున్నెని? యుడుగరయ్యె దరింక ప్రాఁతలగడన. ప్రాఁత పల్కుల దూఱఁ, గినియెదరె యేరు? నేఁటి మాటలఁ దెగడ, నో వాదవుఁ గాక. ప్రానుడి నగ్గింపఁ నుబ్బుదురె యేరు! నేఁటి మాటల మెచ్చ నాదట వుట్టుఁ. బ్రానుడుల

నెఱిఁగించి పుత్తురె యెరుఁ బనులు సక్కఁగఁ గాఁగఁగోరువారు? ప్రాణుకుల కయికొల్లె నిపుడు తీర్పుల యొడఁబళ్ల కమ్మలయు మీఁద? దెవ్వులు గదిరిన యక్కిలి పట్టి సానన్న యపు డొక్కమందులవాఁడు బ్రాఁబల్కులను మందు సదించెడు చొప్పుఁ జెప్పంగఁ దల్లికి నెటులుండు వగవుఁ, డే దయ్యోనేనియు నొడ్లకుఁ జక్కఁగ నెత్తి యంగ వలతురే, దేటగాన తెలిసెడి యన్నుడియ వలయుఁ గాదె? యొడ్డులత మీఁకుఁ బనిలేని నాఁడు మీకు వలచిన యట్లు చేయంగఁ జనును. బోడులు దక్కంగ నేరట్టి రుండ్రె? నేఁడుగాఁ బుట్టెనె యీపాడి నేల? వాలాయమే తీరు నుడువుడు రెల్లరు వరికించి తెలియుఁడు రిత్తవంతేల? నివ్వెఱ గొందిన నార్తురే ప్రానుడి? నాలితో నెవ్వండు బ్రాఁబల్కులాడుఁ గాఁగిటఁ దాఁబట్టి ముద్దాడు నాఁడు? నెయ్యంపు నెచ్చెలులు గూడి యున్నెడలఁ బ్రాఁబల్కులాడంగ మురిపె మొదవెడునె? యుల్లమున మొల్లమిఁ వేడ్క వైకొనునె? యలయు నెడ డయ్యునెడ నాఁకొన్న యెడల నొచ్చునెడఁ గినిగొనెడ జాలి గొన్నెడలఁ బ్రాఁబల్కు దనకుఁ దా వెడలి రానగునే? యెగ్గు సేసిన పగఱ నెడ లేక పీకమైఁ బెల్చనఁ బ్రబ్బుచు నుగ్గడించుడును, వెల్వెడవె నిక్కంపుఁ గ్రొందెనుఁగు నుడులు, గన్నుల యు మిసెడు నెరగళ్ల యట్లు, తోలుఁ దొఱంగిన చిల్వ రాయని తోఁకఁ ద్రొక్కఁగ వెసనూర్పు చిలుముఁ బోవలట్లు? యలరునెడఁ దనియునెడ వేడ్కగొన్నెడలఁ గులుకునెడ, ముఱియునెడ, నుబ్బియున్నెడల వెలి నొలుకు వాతను సాజంపు నుడుల; క్రొమ్మెఱుఁగుఁ దీవలవి; మెద కొలిమి నేరు ఢళఢళ మనుపయిఁడి పలుకులు; కూర్మివెల్లువ యల లవి; గ్రొవ్విరి తావులు; వలుకుల సాని దా వీణియ గోట మీటినఁ జెలఁగెడు మ్రోఁత వోలె హారవు మొల్లముగాఁగఁ జేయునుడులు; వంటనూఁదఁగ దగు; వాచవి పుట్టించు; లేనగవు లేమ వాతెఱ దొండ పండ్లు. యిటువంటి సాజంపు మాటలఁ దొఱఁగి, ప్రాఁబల్కులను గుండు ఱాలనుఁ గప్పి, మీఁతలఁపు నొడ్లకు నెఱిఁగించి పుచ్చుఁదొడఁగుట కన్నను మిన్నకుండుటయ మేలని తోఁచదె వగవఁగ మీకు?

నెఱవుమైఁ జూడుఁడు: మిమ్ము నరికట్టి, నిచ్చలు మీనుడువు నుడువులవి విడిచి ప్రాఁబల్కులన కాని పలుకంగఁ గాద, ప్రాఁబల్కులన కాని చెవి సొన్పఁ గాద; యని యాన వెట్టిన, మీరు రెన్నాళ్లె యాపగిది సేయుడును, వినువారదవకున్నె? "నోరారఁ దీపారు తెలితెల్గుఁ బల్కులు వలుకంగ నేనాఁడు గాంతు మొక్కొ? యిచ్చమై మానాల్క సాజంపు సొంపునఁ దలఁపులఁ దెలుపను వలను గనునె? యాలియు బిడ్డయు నెయ్యునియుఁ దోడ నిచ్చమై మేమెపుడు ముద్దులు గులుక నరమర

[illegible] మాటాడఁ గలుగు? వీనుల విందుగా మఱియెన్నఁడున్నేనిఁ జిన్నారి పొన్నారి న[illegible] [illegible]లితెల్గు వినఁగఁ గాంతుమొ లేదో,” యని కుంది కుంది, యాచెట్ట కట్టడి గ్రొన్నాఁ ద్రోఁద్రోవఁ గడఁగుదు. రంతియ కాదు; మగుడ నేరును నటి[illegible]ల వెడఁగుఁ [illegible] జేయఁ దలవద యని చెప్పెదర మీరు. గాదు వో, బయిసుక వట్టి మీరదియ సెత్తుమందురుగాక; యందురె మీరు విన్న వెద్దలు నాక, పాఱ్లు గాఁపులు నాక, మెల్లర కట్టివి లగ్గ; వలయునని? దయ్యాలయును తేండ్ల ప్రాఁడెంకు లిపుడు మేటు లయి సొబగులయి యుండెనేనిఁ, దగునె మనకెల్లరకు నిచ్చమై మనఁగ? యరిసెలు వడియాలు లెస్సలు గానిండు; దగునె నిచ్చలు బిడ్డలవి యారగింప? వంకాయ మేఁచిన చిఱి కందిప్రప్పు సచ్చిన పెద్దలు దినరట్టె పో, నిలిచిన పెద్దలు బోసేయుచుం డఁగ, నిచ్చలు వానిని నేమమ్ము వట్టి యేరుజ్జగింతురు దొసగొందు ననుచు? నేమమ్ము [illegible]కనైన మాఁద్రి నుండని నాఁ డేరు వాటింతురయ్యా? “లచ్చ” కొక్కరు లేర ప్రాఁబాసమేర మీఱక కట్టుమై నడచు వారు.

‘నన్నియగట్టిన కట్లుద్రెంపెదరె? చదువుసానిని బోడిగావింత్రె’ యంచు డెప్పెద రీరలు నిజమునుఱక. ప్రాఁతకట్లవి గొన్ని వెద్దయుం బ్రొద్దొడుఁ, గ్రొత్త పోగులులేమిఁ, బ్రిదిలెఁ దామ. యిఁకఁ గొన్ని సిక్కువడఁ ద్రెళ్లంగఁ బీకిరి తెలియమిఁ బెద్దల; యేమిసెప్పఁ? బ్రాఁద్రోవ వారాఱ్వఁ బాటించరైరి. మీకుఁ జిక్కయినవి మీరు వెఱికితి రేని, మాకుఁ జిక్కయినవి మేమూడ్తుమయ్యా. బాసకట్లెల్లను బంటి కాట్లకులోఁగి, నాల్కదెబ్బలు వడియు నుమ్మిఁదడిసి, చివికితునకలుగా వె వుటుకు మనచు? గ్రొందెనుఁగు నెల్లరకుఁ దెలియఁగాదట్టె! యూరూరినుడులవి వేఱువేఱట్టె! యట్లేని, వేనవేల్ తెనుఁగు లెల్లెడలఁ ద్రిమ్మఱుచుండు వారెటుల నొండొండ్ల నెఱిఁగి కొని పనులను నవరించువారొ? చుట్టలు నెయ్యరులు వెక్కుళ్లులందుఁ గల వారు సెప్పంగ నాలించితయ్యా. కొలువునకుఁ బలుచోట్లఁ గ్రుమ్మఱు వారలు సెప్పంగఁ జెవులార నే వినితి నయ్యా. నేనును గొందఱఁ బెఱచోట్ల తెనుఁగులఁ బల్కరించితి నించు మించుగ నెల్లెడఁ బెద్దలెల్లరు నొక్క చొప్పు నుడివెదర. యించుక యెడమున్నదని యొప్పికొన్నఁ, బెఱబాసపలె నెఱుఁగరామి లేద. కబ్బములన కల్గు ప్రాఁదెనుఁ గన్ననో, పలుఁదెఱఁగులయి తోఁచుఁ బరికించి చూడఁ; బరిసెను మాటలు వెక్కు లందులవి; యేడను వినరామిఁ దెలియరే రిపుడు. ప్రాబాస కట్టడిఁదుదముట్టఁ గన లేక యెవరికెట్టులు దోఁచెనట్లు వ్రాయ, వ్రాసిన వారేనిఁ దమవ్రాల మఱునాఁడు

దెలుసు రయ్యేదరట్లు బాస సివికెఁ నూటిలో నొకటికేన్ బ్రాఁతమాటలకుఁ గట్టడ సెప్పంగ నేరయ్యాలావు? గ్రాంథెనుఁగుఁ గట్టడి గడవఁ గాదే రేని వెన్నతో బాల తోఁ గ్రోలినవారు. గడుపులోఁ గూడఁటుగునట్టు లుండుఁ. గూడఁటగ చక్కట దెలియ రాకున్నఁ గూడఁటుగక పోవఁగాద చుండు. పుట్టుగు గోలెను మన గ్రా బాస సక్కటి దెలియకయ నేర్వనయ్యే. లాఁతుల బాసను నేర్వంగ దాని చక్కటి నెఱుఁగుట దోడుగానుండుఁ. బ్రాఁదెనుఁగు వెఱబాస యట్టిది గాన దాని చక్కటి నెఱుఁగఁ గోరుదు రెల్లఁ. బ్రాఁదెనుఁగు నేరును మాటాడకునికి, మాటాడి నేర్వఁ గాఁ గాదు దానిఁ. దెనుఁగుఁ గబ్బములెల్ల నొక యూరఁబుట్టెనె? కయితగాత్రెల్ల రకు నొకయూరి నుడియె? తిక్కఁడు పెద్దన లొక్క బాసాడిరె? పాఱుచుఁ జదివినస వాసి యగ పడున; కలయంగఁ జూచినఁ నన్నయ తిక్కల నుడులను నొక్కింతగా నగున. తెనుఁగు నాటను గల నూళులనెల్ల నుడిగములు సమకూర్చి ప్రోఁపుజాపురాయు, యీనాటి పెద్దల నుడులను నేర్చి కతయేనిఁ గమ్మని గివ్వరాదట్టె! నన్నయ, దిక్కండు, వెద్దనంబోని తొలికైతకాండ్రకుఁ దొలి చదువరులకు వెన్నాన గా నేరు నుడిగముఁ పొత్తాలు వెంకన, రంగన, సూరన వోలెఁ జేసిరె? యేనాట నీ కట్టుఁ గలదె? నుడి కుప్పఁ గెలగించి నుడు లేఱి కూర్చి కయితమ్ము సెప్పిరే కమ్మగా నేరు? పెద్దల కబ్బాలు గాలించికాద్దె వెంకన రంగనలు వ్రోవిడ నోపిరి? బాసను బరికించి బాసకట్టడి గనిరి గాక, గట్టడి మున్న చేసి మఱి వ్రాసిరె? ముందెద్ది విద పెద్ది సూడక కడఁకఁ దబ్బిబ్బు సేయ మీపేర్మికిఁ దగునె? పొత్తాల పుట్టువు నెఱినెఱుక గలరు! మీయట్టి రిట్టు లన నేమి నాఁ గలదు.

పెద్దలచే విన్నదించుక నేనుఁ బేర్కొంటి నిచ్చోటఁ దెలియంగఁ బడఁగ. నీ కమ్మలో నేను గడుఁబూన్కి వూని కూర్చితిఁ బెక్కులు వ్రాఁతనుడులు నాయోపు నంతకుఁ బ్రావరువడి వట్టె. ప్రాబాన సదువర్లు మెప్పు వచ్చి పసదన మిత్తురని యాస సేసి దొరఁకొన్న పనియని తోఁతెంచుఁగాని "ప్రానుడి పిఱుఁదన తవిలి పోవఁగఁగాద. యిట ముంద రేమయిన నయ్యె; నిటమున్న దొలి చొప్పు సొప్పడద"నుచుఁ గనుపించి చాటి చెప్పఁగ నిట్లు వ్రాసితినయ్య. నాకది నూడంగ మేలనఁగ రాద. చచ్చి క్రుళ్లిన డొక్కులా నుడులు ద్రవ్వి పిన్నబిడ్డలవాత వైవంగఁ జనదు. బూచులని పాఱుదురు వీఁగి తలడిల్లి. తొలుత మీరలు సదువురచ్చ గూర్పంగఁ, జదువుఁ

బెంపుఁగను నైచాలు జతనాలు సక్కఁజేయఁగలార యని యాససేసి యుంటిని, మీ
పనా పన్నుగడలెల్లఁ బనుపడక గుటికి నవి దవ్వులనగుట, పగఁగూరి నాతోఁపు మిమ్ము
విగిచితిని. డగు చొప్పు మదినరసి నేఁటి యదనునకు నొనరెడు వడు వొకఁడు వాడిగాఁజేసి,
మాలలు-గాఁపులు నాక, యెల్లరును జదువులు నేర్వంగ నియ్యకొనుఁడు. నేఁటి పెద్దల
పడుల తిన్నగాఁ గూర్చి వ్రాఁతలు నేర్వంగ నియ్యకొనుఁడు. నిక్కంపు నాఁడెమ్ము
దెల్విచేఁ బొసగు; రిత్తనుడికారములఁ బొరయదయ్య. యిప్పటి మన యేలికల బాస
గాఁపులు మాలలు సులుకఁగాఁ జదువంగ, నుడువ నెట్లయ్యె? మన బాస వెఱలకున కాద
మనకేనిఁ గడుఁగొడివె యెట్లయ్యె? నదియుఁ దలపోయఁ, గదురదె నాన మది మీకుఁ?
గ్రాఁదెనుఁగ తగులఁ బడి, క్రొందెనుఁగు మీరుసాలించ కునికిన చదువు కొఱయయ్యె.
మాట మాటకు గుటక వైవక మీరేని మాటాడ నేరరీమేటిబాస. మాట మాటకు
మేర మీరితి మేమొకో యని కట్టుఁ బొత్తాలు సూచివ్రాసెదరు. ఎంత మేటిదియయి
న నేమయ్యెనయ్య? తలఁపుతో వాతి కేన్, జేతి కేన్, రాద. కాసికిఁ దాతేఁగి
మాచి తెచ్చినవేని, మిన్నేటి నీళ్లు లేక, మేటివేని, దప్పివోఁ ద్రావంగ నగునె యెల్ల
రకు? మైలవోఁగలయంపి సిలుకుట కగునేమొ. బెఱనాళ్ల చదువులపాడిని మీరు
వాడిగాఁ జేకొన మెయికొనరేనిఁ, దెనుఁగులు ముతకలయి వెనుకఁ జిక్కుదురు. వెఱ
వారు దెలివొంది నాఁడెమ్ము మిదిలి, మించి పొదురు సుండి డిగ ద్రొబ్బిమనల. నతం
కంతకు వన్నెవాసియుఁ దఱఁగి, రూపఱి, లావేది, యెత్తువడి, క్రుంది, తెనుఁగుఁ బలు
కుల వెలఁది సిందఱవోయి, లాఁతిబాసల సాన్లు నాఁడెమై క్రేడింపఁ, జింపిఱిగొట్టవు నే
పొందదింక: నమ్ముఁడ, నమ్ముఁడ, నమ్ముఁడ, నిజము. నాతలఁపు గీడేనిఁ, జెప్పి దూ
ఱుండు; పెద్దలు; మీయెదుట రిత్తవల్క. నాయితమ్మునకునై యారివేరమును బూ
నంగ లేదయ్య; బూమియ సెప్పఁ; బాడికినై తగవు; వాలి చుట్టలమె? యెడ్డారమునకు
వాదూనంగలేద. ముఱకటించు కొనకుండి మోములు మీరు. నెయ్యమ్ము సెదరంగ
నియ్యకుఁడయ్య. నాచెప్పు మాటలు దప్పుగాఁ దడవక, నాఁడెమ్ము సక్కగా నరసి
కొనుఁడు. కడుఁగూర్మి సదువు నెడఁగలరేని మీరలెల్ల వారికి లగ్గు నింపెట్లు గూరునటు
లన చేయుండి పట్టు విడిచి. నాచెప్పఁగల యది సెప్పితయ్య. యీవిట్టులంటి నావలవదు
మీకు; తరుసంటి పలుకంటి వని కసరఁగాదు. తప్పులు గనిపించి దయసేయుఁ డయ్య.
కలరూపుఁ దెలిసి యవుఁగాదనుఁడ మీరు. గేలెత్తి మొక్కెదఁ గినియకుఁ డయ్య.

యెలమి నాయెడ మీకు నలరెడు నయ్యా. వరవుడమును నిచ్చ పన్నఁగలాఁడ; నాడిగము వడవుఁడ. యూదవ్రానరుఁడ. యించెదు నానుదు లెల్లను మీకుఁ! గండయ్య! పిం డయ్య, కొండయ్య మేల. మనరచ్చ దయ్యమ్ము మనచును గాత! అక్కన సిగలోనఁ జొక్కన మోమున సానుల నెలకొల్పు మాను దొరలు సిరి, సేవ, నుడినెఱుఁగు సప కూర్చి మంత్రు తెనుఁగుఁ జదవుల రచ్చతీర్పరుల నెల్ల. భళిరె! భళి! భళిరె! భళి భళిరె భళి! భళిరె!

పర్లాకిమిడినుండి,
యొకవేయుఁ దొమ్మిదినూఱులుఁ
బదమూడు నగునేఁట, నాలు
వవు నెల తుదినాఁటనంచిపుచ్చినది.

ఇట్లు, మీయడియరి,
నీడ నేనిడితిఁ గైవ్రాలు
గిడుగు వేంకటరామమూర్తి.

(ఈవ్యాసము సలక్షణాంధ్రభాషపైఁ గత్తిగట్టిపోరుచున్న రావుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారిచే రచింపఁబడినది. సలక్షణభాష దుర్గ్రాహ్యమని స్థాపించుటకై యీభాషకు మాదిరిగ నీవ్యాసమును పంతులుగారు రచించినట్లు తోఁచుచున్నది. కాని మాఱుమూల పదములను, మాఱుమూల రూపములను, ఏఱిగుదిగ్రుచ్చి యెవ్వరికిఁ దెలియకుండుటయే పరమార్థముగా వ్రాయఁబడిన యీ వ్యాసము సుగ్రాహ్యమై, సరసమై, నిరర్గళముగా వ్యవహరింపఁబడుచున్న సలక్షణభాష కుదాహరణముగా సహృదయులగు నాంధ్రభాషాభిజ్ఞులు గ్రహింపరు. ఇట్టి యపూర్వకావ్యరచన శబరవాగనుశాసనులగు రామమూర్తిపంతులుగారికే చెల్లినది గాని యితరుల కలవడుట కష్టము. అచ్చ తెనుఁగు కావ్యముల రచించిన మహాకవులకుఁగూడ నలవడియుండలేదు. మఱియుఁ బ్రతిపక్షదూషణవాక్యములు వ్యాసమందచ్చటచ్చట నున్నవి గ్రామ్యవాద రీతి చదువరులకుఁ దెలియుఁగాక యని వానిందొలఁగింపలేదు.)

సంపుటము 7. | కాళయుక్తిసంవత్సరము. జ్యేష్ఠాషాఢమాసములు. | సంచిక. 2.

ఆంధ్రసాహిత్య
పరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

ప్రధానవ్యాసములు.

1. ఆంధ్రపంచకావ్యములు. — కొత్తపల్లి సూర్యరావు.
2. చోళపాండ్య దేశాంధ్రప్రాబల్యము. — హరిసేతురామయ్య.
3. శివరాత్రిమాహాత్మ్యము. — శ్రీనాథమహాకవి.
4. ద్రావిడాంధ్రభాషల యన్యోన్యసంబంధము. — టి. యస్. మురుగేశంపిళ్లె.
5. ప్రతాపచరిత్రము. — ఏకామ్రనాథుఁడు.

చెన్నపురి.

విషయసూచిక.

1. ఆంధ్రపంచకావ్యములు శ్రీ [illegible]త్తపల్లి సూర్యరావుగారు.	...	...	65–83
2. [illegible]ళపాండ్య దేశాంధ్రప్రాబల్యము హరి సేతురామయ్యగారు.	...	...	84–[illegible]
3. శివరాత్రిమాహాత్మ్యము శ్రీనాథమహాకవి.	...	...	93–108
4. ద్రావిడాంధ్రభాషల యన్యోన్యసంబంధము టి. యస్. మురుగేశంపిళ్లెగారు.		...	109–132
5. ప్రతాపచరిత్రము. ఏకామ్రనాథుడు.	...	...	133–144